3

## సీఎం రేవంత్ రెడ్డిని కలసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం । 8 । అక్టోబరు । 2025 । పేజీలు 4

# విధుల బహిష్కరణ




2

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 7. (ప్రజాజ్యోతి)
సీజేఐ బిఆర్ గవయ్ పై యత్నన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై దాడియే అని నంద రమేష్ అధ్యక్షులు అన్నారు.బార్ అసోసియేషన్ కామారెడ్డి, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు ఒక సనాతన వాది  కోర్ట్ హల్ లో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి యత్నించడం అత్యంత హేయమైన దుర్మార్గమైన  చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అపోసియేషన్ తీవ్రంగా  ఖండిస్తున్నామన్నారు.

# కుక్కల స్వైర విహారం





3

## రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి!




బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని జిల్లా డిసిఓ రామ్మోహన్‌రావు సూచించారు. మంగళవారం బాన్సువాడలో వరి ధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభానికి ముందుగా అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల పరిధిలోని పీఏసీఎస్ కార్యదర్శులు, సిబ్బంది, ట్యాబ్ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రేడ్ 'ఏ' రకం వరికి క్వింటాల్‌కు రూ. 2389, సాధారణ రకం వరికి రూ. 2369 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. ధాన్యం తూకం, రవాణా, చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఇబ్బందులు రానీయకుండా తక్షణమే కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్, క్లస్టర్ అధికారి కవిత, సీనియర్ ఇన్స్పెక్టర్లు నర్సింహులు, నాగరాజు, సాయినాథ్, సృజన్, అలీమొద్దీన్, సొసైటీ కార్యదర్శులు జకీర్ హుస్సేన్, విట్ఠల్, శ్రీనివాస్, భూమయ్య, వెంకట్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ని కలిసిన మాజీ జెడ్పిటిసి

రామారెడ్డి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)
జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ను మంగళవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుందని, వారికి సరైన సమయంలో సరైన గౌరవం అందిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి ఐక్యంగా కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా పని చేయాలని సూచించినట్లు మోహన్ రెడ్డి తెలిపారు.



## 108లో ప్రసవం

రామారెడ్డి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డిపేట స్కూల్ తండా కి చెందిన, రత్తుల సంతోషి కి పురిటి నొప్పులు ఎక్కువ రావడం తో 108 అంబులెన్సు కి సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది సంతోషి ని కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని వస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికం అవడంతో అంబులెన్స్ లో సంతోషి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. నార్మల్ ప్రసవం చేసిన 108 సిబ్బంది ఈఎంటి రాములు,పైలట్. రాజేందర్ లను కుటుంబ సభ్యులు అభినందించారు.



# కామారెడ్డి బార్ అసోసియేషన్ విధులు బహిష్కరణ




కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 7. (ప్రజాజ్యోతి)
సీజేఐ బిఆర్ గవయ్ పై యత్నన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై దాడియే అని నంద రమేష్ అధ్యక్షులు అన్నారు.బార్ అసోసియేషన్ కామారెడ్డి, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు ఒక సనాతన వాది కోర్ట్ హాల్ లో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి యత్నించడం అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అపోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆ దాడి స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు.భారత రాజ్యాంగపై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నాం అని అన్నారు. నంద రమేష్ అధ్యక్షులు బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతన వాది కోర్టు హాల్లో న్యాయమూర్తులు అందరూ చూస్తుండగా దాడికి యత్నించ్చాడు అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ విధులు బహిష్కరించడం జరిగింది. ఆ దాడి స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు భారత రాజ్యాంగం పై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు.
రాజ్యాంగం కొనసాగిస్తున్న కొన్ని పార్టీలు సంస్థలు భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అమలు చేయడం వారికి ఇష్టం లేనట్టుగా ఈ చర్య మరోసారి రుజువు చేసింది. కావున సనాతనవద దుష్టశక్తులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజలందరికీ ఈ సందర్భంగా కోరుతున్నాము మంగళవారం జిల్లాలోని కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ సీనియర్ నాయకులు జగన్నాథం , శంకర్ రెడ్డి , వెంకట్రామిరెడ్డి , క్యాతం సిద్ధిరాములు , ఆజాద్ , మురళి , సురేందర్ రెడ్డి , గోవిందరావు , వేణుగోపాల్ వేణుప్రసాద్ , అన్సర్ అలీ, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



గాంధారి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని చేద్మల్ తాండలో మంగళవారం రోజు వరి కొనుగోలు కేంద్రాన్ని మహిళా అధ్యక్షురాలు సేవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు తమ కష్టార్జిత పంటను ప్రభుత్వ నిర్దేశిత మద్దతు ధరకు విక్రయించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. పంట తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులు ఎటువంటి మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహక బోనస్ ప్రకటించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఓ పద్మ, సిసి సౌజన్య, తాండ పెద్దలు దౌలత్ రామ్, పంచాయతీ సెక్రటరీ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి

సదాశివనగర్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండలం ఉత్నూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుండి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని మేనేజర్ సురేందర్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉత్నూర్ శాఖ ఆధ్వర్యంలో సిబిఆర్ఎం సమావేశ%శీ%లో నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి బ్యాంకు మేనేజర్ శ్రీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బ్యాంకు నుంచి స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు నిర్దేశించిన బ్యాంకు రుణాలను సకాలంలో టార్గెట్ పూర్తి చేయడానికి నా వంతు సహకరిస్తానని సూచించారు. సమావేశంలో సి.సి భూమయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళా సభ్యురాలికి లోను బీమా. 200000. ప్రమాద బీమా కింద 1000000. రూపాయలు సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా సౌకర్యం ప్రతి సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు బాలంబాయ్, లావణ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, సీసీలు భూమయ్య, నరేందర్ రెడ్డి, వివోఏలు ప్రవీణ్, మహేశ్వరి, భీమ్రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యూత్ కార్యవర్గం ఎన్నిక



రామారెడ్డి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల యూత్ పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మొగ్గుల ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.రావుఫ్, రంగు రవీందర్ గౌడ్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు నామాల రవి,ఆధ్వర్యంలో మండల యూత్ అధ్యక్షులు పిప్పరి గణేష్ అధ్యక్షతన మండల యూత్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు,జాశ్వా ఎండి.అద్నాన్,ప్రధాన కార్యదర్శి పండ్ల నిశాంత్, కార్యదర్శి సిహెచ్.రమేష్ , జి.రంజిత్,కోశాధికారి సురేందర్, సలహాదారులు కె.రంజిత్ , జె.అరవింద్,జి. శ్రీకాంత్ గౌడ్, సంతోష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన నాయకులు

రామారెడ్డి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని గొడుగు మర్రి తండా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బానావత్ రాజు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ను మర్యాదపూర్వం కలిశారు.

# గ్రామ సింహాల స్వైర విహారం



రామారెడ్డి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలో కుక్కల బెడదతో భయాందోళనలో గ్రామస్తులు, ఈ కుక్కల బీభత్సం వలన బయ భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ కుక్కల బెడదను నివారించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం, అదేవిధంగా ఈ యొక్క కుక్కలు చిన్న పిల్లలపై, ఒంటరిగా వస్తున్న వ్యక్తులను, అదేవిధంగా ద్విచక్ర వాహన దారులను పై దాడి చేస్తున్నాయి గ్రామంలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఈ యొక్క కుక్కల బెడదను తీర్చవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డినని కలసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి అక్టోబర్-7(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, మరమ్మతు పనుల పురోగతి గురించి ఎమ్మెల్యే మదన్మోహన్ వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా వాటిని తక్షణమే పునరుద్ధరించాలని సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదనపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు వంటి అంశాలపై కూడా సవివరంగా చర్చించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.



## ప్రమాదాలకు అడ్డాగా వైన్స్ నిర్వహణ.

**- నిబంధనలకు విరుద్ధంగా వాహనాల పార్కింగ్.**

**- ఆర్టీసీ మరియు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**



భిక్కనూరు, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలో గల సిద్ధ రామేశ్వర వైన్స్ నిర్వహణ పట్ల మండల మరియు పరిసర ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ కు వాహనాల పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనాలు రోడ్డు మీది వరకు పార్కు చేస్తుండడం వల్ల వెళ్లే వాహనదారులకు, ఆర్టీసీ వారికి చాలా ఇబ్బందికర వాతావరణం నెలకొంటుందని, పై అధికారులు స్పందించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## క్రీడాకారులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి



భిక్కనూరు అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)
ఇటీవల రాజధాని లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పింక్ విక్టరీ రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, భిక్కనూరు శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ పీఠాధిపతి సదాశివ్ మహంత్ సూచించారు. మండల ఖ్యాతిని రాష్ట్రస్థాయి వరకు తీసుకెళ్లాలని వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోచ్ భరత్ రాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జయంతీ వేడుకలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ కమిషనరేటు కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశానుసార%శీ%గా. అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె.రామచంద్ర రావు ఆద్వర్యంలో, శ్రీ మహర్షి వాల్మీకి జయంతి కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మహర్షి వాల్మీకి ఫోటోకు పుష్పగుచ్చాలు సమర్పించడం జరిగింది. అనంతరం అదనపు పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీ మద్రామాయణ మహాకావ్య సృష్టికర్త శ్రీ శ్రీ మహర్షి వాల్మీకి అనియు, ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాడిగా అడవిలో పెరిగి, సప్త ఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహానీయుడు వాల్మీకి అనియు, మనము అందరమూ ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందని, ఆదర్శవంతమైన జీవితం గడపడంతో పాటు సమాజ శ్రేయస్సుకు అవసరమైన జీవన సూత్రాలను, రామాయణం ద్వారా వాల్మీకి బోధించారని తెలియజేశారు. ఈ జయంతి సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంటులు శ్రీ శంకర్, బషీర్ అహ్మద్, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ లు శ్రీ శ్రీనివాస్, తిరుపతి మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్స్ శ్రీ ఎస్.వీరయ్య, పోలీస్ కార్యాలయంసిబ్బంది,సి.సి.ఆర్.బి, సి.ఎస్.బి, ఐ.టి కోర్ , పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వరి, పత్తి పంటల పరిశీలన



గాంధారి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని దుర్గం గ్రామంలో మంగళవారం రోజు వ్యవసాయ అధికారి రాజలింగం క్లస్టర్ ఏఈఓలతో కలిసి వరి పొలాలను, అలాగే మండల కేంద్రం శివారు ప్రాంతాల్లో పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన పంటలకు సోకిన తెగుళ్లు, వ్యాధులను గమనించి, వాటి నివారణకు తగిన సూచనలు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. రైతులు నాణ్యమైన ఎరువులు మాత్రమే వాడాలని, ప్రభుత్వ సూచనలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని ఆయన సూచించారు.

## మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవసరమైన నిధులు మంజూరు చేయండి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**




ఎల్లారెడ్డి అక్టోబర్-7(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్‌లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన రివ్యూ సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనుల పురోగతి, ఇటీవల భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పోచారం ప్రాజెక్ట్ బలోపేతం, సిల్ట్ తొలగింపు చర్యలు, అలాగే ప్రాజెక్ట్ ప్రవాహం క్రింద ఉన్న అడవిలాగా మరీనా చెట్ల తొలగింపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ు గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యం కారణంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మైనర్ ఇరిగేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఈ%ు%సి, చీఫ్ ఇంజినీర్లు, సంబంధిత అధికారులు జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంత రావు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున ప్రయాణాలు.

**- మచ్చుకైనా కానరాని అధికారులు**

**- మరమ్మత్తులకు నోచుకోని రోడ్లు**



భిక్కనూరు అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణం మొదలుకొని పరిసర గ్రామాల వరకు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను పట్టించుకునే వారు లేక, వాహదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ కూడా, సమస్యను గుర్తించి మరమ్మతులు చేపట్టే ఆలోచన కూడా అధికారులు చేయకపోవడంతో, వాహనదారులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో అయినా రోడ్ల దశ మారుతుందేమో అని ఆశగా ఎదురుచూస్తున్నారు.



## ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యేలు మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7( ప్రజా జ్యోతి)
నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు లు పరామర్శించారు. ముందుగా తల్లి లక్ష్మి నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు లు నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ల వెంట కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## సోమవారం అర్ధరాత్రి తనిఖీలు



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7 (ప్రజా జ్యోతి)
సోమవారం అర్ధరాత్రి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆకస్మికముగా తనిఖీలు నిర్వహించడం జరిగింది . అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్నగరంలోప్రధానమైనటువంటి రైల్వే స్టేషన్ , ఆర్టిసి బస్టాండ్ , గాంధీచౌక్ , నెహ్రూ పార్క్, శివాజీ నగర్ , కంటేశ్వర్, దేవీ రోడ్డు , ఫ్లై ఓవర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నిజామాబాద్ లో ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా బయటి ప్రాంతాలలో నుండి వచ్చి ఇక్కడ రైల్వే స్టేషన్ ఆర్టిసి బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఉంటూ, ఎలాంటి కారణము లేకుండాబయటతిరుగుతున్నటువంటి వారిని చెక్ చేయడం జరిగింది. అనంతరం వారందరికీ కౌన్సిలింగ్ లు నిర్వహించడం జరిగింది. రాత్రి సమయాలలో మళ్లీ తిరిగి నట్లయితే వారిపై తగు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఏడాది పూర్తి



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి మంగళవారంతో సంవత్సరం పూర్తయిన సందర్భంగా, డైరెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల సమస్యలను సమీక్షిస్తూ, మార్కెట్ అభివృద్ధి దిశగా పారదర్శకంగా సేవలందించడం నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ పదవికి అవకాశం కల్పించి ప్రజల సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన నాయకత్వంలో మార్కెట్ కమిటీ మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి రైతులకు న్యాయమైన మద్దతు ధర, సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఇందల్వాయి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు స్నేహితులు అందించిన సహకారం, మార్గదర్శకతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్నికల సమయంలో నియమాలను వివరించిన ఏసిపి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 7 (ప్రజా జ్యోతి)
ఎన్నికల సమయంలో నియమాలను వివరించిన ఏసిపి. నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం నిజామాబాద్ సందర్శించిన ఎసిపి రాజా వెంకట్ రెడ్డి. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి. రాబోవు ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ ల ఎన్నికల దృశ్య తీసుకోవలసిన జాగ్రత్తలు, అమలు చేయవలసిన నియమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి సీఐ కె వినోద్, ఎస్సై షరీఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను పరామర్శించిన న్యావనంది గ్రామ నాయకులు

నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):
నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నరసమ్మ ఇటీవల మృతిచెందిన సంగతి తెలిసిందే. మంగళవారం సిరికొండ మండలం న్యావనంది గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి కింది నరేందర్, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి లింబాద్రి, దామోదర్, మహిపాల్, అలాగే బీజేపీ నాయకుడు బాల గంగాధర్ తదితరులు ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వరద కాలువలో పడి ఒకరు మృతి



కమ్మర్ పల్లి అక్టోబర్ 7,ప్రజా జ్యోతి.
కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన కొమిరే రాజేందర్, వయస్సు:47 బట్టలకు బురద అంటుకోవడంతో కడుక్కోవడానికి నాగపూర్ గ్రామానికి వెళ్ళ రోడ్డులో గల వరద కాలువలో వెళ్లి కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు వరద కాలువలో పడి మునిగి చనిపోయాడని పోస్టుమార్టం కొరకు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహంను పంపనయినదని దర్యాప్తు చేస్తున్నామని కమ్మర్పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి తెలిపారు.

# ఎక్సైజ్ కేసులో మహిళకు ఏడాది జైలుశిక్ష, పదివేల జరిమానా



మోర్తాడ్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)
గుడుంబ విక్రయిస్తు పట్టుబడిన మహిళకు ఏడాది జైలు శిక్ష పడిందని పది వేల రూపాయల జరిమానా విధిస్తూ అర్మూర్ కోర్ట్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సరళ రాణి మంగళవారం తీర్పు వెల్లడించినది మోర్తాడ్ ఎక్సైజ్ ఎస్సై మానస తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిరామకృష్ణ ప్రకారం 05.01.2024 న నిందితురాలు పూజారి మౌనిక హాసకొత్తూరు గ్రామంలోని తన ఇంట్లో గుడుంబ అమ్ముతు ఉండగా మోర్తాడ్ఎక్సైజ్ ఎస్ఐ మానస నిందితురాలిని పట్టుకొని కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరిచి అభియోగపత్రం దాఖల్ చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ ముగ్గురు సాక్షులను కోర్ట్ లో ప్రవేశపెట్టి నేరం రుజువు కావడంతో సదరు మహిళకు ఒకసంవత్సరము జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానా విధిస్తూ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సరళ రాణి తీర్పు వెల్లడించారని తెలిపారు నేరస్థురాలికి శిక్ష పడటానికి కోర్ట్ లో సాక్షులను ప్రవేశ పెట్టి నేరం రుజువు కావడానికి సహాయం చేసిన మోర్తాడ్ ఎక్సైజ్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ అశోక్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభినందించారు.